# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) స్వదేశాలకు ప్రవాసులు పంపించే డబ్బు విషయంలో భారత్ 2018లో అగ్రస్థానంలో నిలిచినట్లు ప్రపంచ బ్యాంక్ తాజా నివేదికలో వెల్లడించింది. 2018లో ప్రవాస భారతీయులు 79 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,53,000 కోట్లు) మేర భారత్‌లోని తమ కుటుంబీకులకు పంపినట్లు వెల్లడించింది.

బి) భారత్ తర్వాతి స్థానాల్లో చైనా (67 బిలియన్ డాలర్లు), మెక్సికో (36 బి.డా.), ఫిలిప్పీన్స్ (34 బి.డా.) ఈజిప్ట్ (29 బి.డా.)లు ఉన్నట్లు ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

సి) గత మూడేళ్లుగా భారత్‌కు వివిధ దేశాల్లోని ప్రవాసులు పంపిస్తున్న సొమ్ము క్రమేణా పెరుగుతోంది. 2016లో 62.7 బి.డా. పంపిన ప్రవాస భారతీయులు 2017లో 65.3 బిలియన్ డాలర్లను పంపారు.

డి) 2018లో నిరుపేద, మధ్యతరహా ఆదాయ దేశాలకు 529 బిలియన్ డాలర్లు, సంపన్న దేశాలకు 689 బిలియన్ డాలర్ల మేర ప్రవాసుల నుంచి నిధులు అందాయి.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ సరైనవే

**2.** ఏ దేశానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సైంటిఫిక్ రిసెర్చ్ పరిశోధకులు ఖగోళ చరిత్రలోనే తొలిసారిగా నక్షత్రాలను కబళించే కృష్ణ బిలం ఛాయా చిత్రాన్ని తీశారు?

1) ఫ్రాన్స్ 2) అమెరికా 3) జపాన్ 4) చైనా

**3.** అంతర్యుద్ధ బాటలో అడుగులు వేయవద్దని అభ్యర్థిస్తూ ఏ దేశాధ్యక్షుడు సాల్వాకిర్ మయర్దిత్, తిరుగుబాటు నేత రీక్ మచర్‌ల కాళ్లపై పోప్ ఫ్రాన్సిస్ ముద్దు పెట్టిన ఘటన వార్తల్లో నిలిచింది? (శాంతి స్థాపన ఒప్పంద చర్యల కోసం వీరిరువురూ ఏప్రిల్ 12న వాటికన్ సిటీలో సమావేశమైనపుడు ఈ ఘటన జరిగింది.)

1) దక్షిణ కొరియా 2) అల్జీరియా 3) దక్షిణ సూడాన్ 4) నైజీరియా

**4.** రష్యా అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రీవ్ ది అపోసల్' పురస్కారాన్ని ఎవరికి ప్రకటించారు?

1) చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ 2) భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ

3) కజకస్థాన్ అధ్యక్షుడు నూర్ సుల్తాన్ నజర్ బయేవ్ 4) అజర్ బైజాన్ అధ్యక్షుడు గేదర్ అలీవ్

**5.** చరిత్రలో మునుపెన్నడూ లేనంతటి భారీ స్థాయిలో ఇటీవల ఏ దేశంలో తట్టు (మీజిల్స్) వ్యాధి కారణంగా 1200 మంది మరణించారు?

1) మొజాంబిక్ 2) మారిషస్ 3) సోమాలియా 4) మడగాస్కర్

**జవాబులు:** 1-4; 2-1; 3-3; 4-2; 5-4.

## జాతీయం

**1.** 'జువెల్స్ ఆఫ్ ఇండియా - ద నిజామ్స్ జ్యువెలరీ కలెక్షన్' పేరిట 2019 ఏప్రిల్‌లో ఏ నగరంలోని నేషనల్ మ్యూజియంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు?

1) హైదరాబాద్ 2) బెంగళూరు 3) కోల్‌కతా 4) దిల్లీ

**2.** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2018-19 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు ఎంత మొత్తం రుణాలను పంపిణీ చేశాయి? (2018-19 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల్లో డిపాజిట్లు రూ. 125.72 లక్షల కోట్లకు చేరుకున్నాయి.)

1) రూ. 92.67 లక్షల కోట్లు 2) రూ. 94.67 లక్షల కోట్లు

3) రూ. 96.67 లక్షల కోట్లు 4) రూ. 98.67 లక్షల కోట్లు

3. కాలుష్యంతో కునారిల్లుతున్న 350కి పైగా నదులను పునరుజ్జీవింపజేసేందుకు ఏ సంస్థ నడుం కట్టింది? (నదుల కాలుష్యం కారణంగా తాగునీటికి, వాతావరణానికీ తీవ్రమైన హాని కలుగుతోంది. ఈ నేపథ్యంలో వాటిని కాలుష్య రహితం చేసేందుకు తగిన జాతీయ స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన అమలుకు ఈ సంస్థ కేంద్ర పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసింది.)

1) నీతి ఆయోగ్ 2) జాతీయ హరిత ట్రైబ్యునల్

3) పర్యావరణ మంత్రిత్వ శాఖ 4) కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి

4. 2019 ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేడ్కర్ ఎన్నో జయంతిని దేశవ్యాప్తంగా నిర్వహించారు?

1) 124 2) 126 3) 128 4) 130

5. దిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా (జేఎంఐ) విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఎవరు నియమితులయ్యారు? (వందేళ్ల చరిత్ర ఉన్న ఈ విశ్వవిద్యాలయానికి ఓ మహిళ ఈ స్థానాన్ని పొందడం ఇదే తొలిసారి.)

1) నజ్మా అక్తర్ 2) రిహానా ఖాన్ 3) రెజీనా ఫర్హానా 4) హర్షతున్నీసా

**జవాబులు:** 1-4; 2-3; 3-2; 4-3; 5-1.

## రాష్ట్రీయం

1. భారత నౌకా దళంలో 3 దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించిన రష్యాకు చెందిన 'నాట్య' శ్రేణిలో ఆరోది, చివరిది అయిన ఏ నౌక సేవలకు 2019 ఏప్రిల్ 13న వీడ్కోలు పలికారు? (విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డులో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నౌక 1988 డిసెంబరు 19న భారత నేవీలో విధుల్లోకి చేరి మారిటైం భద్రత, ఆపరేషన్ సర్వీసుల్లో కీలకపాత్ర పోషించింది.

1) ఐఎన్ఎస్ చక్ర 2) ఐఎన్ఎస్ కోజికోడ్

3) ఐఎన్ఎస్ సింధు 4) ఐఎన్ఎస్ షంకుల్

2. తెలంగాణలో మొత్తం ఎన్ని ఎంపీటీసీ (మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గం)లు ఉన్నాయి? (నల్గొండ జిల్లాలో అత్యధికంగా 349, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అత్యల్పంగా 42 ఎంపీటీసీలు ఉన్నాయి)

1) 5,257 2) 5,457 3) 5,657 4) 5,857

3. తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ఎన్ని బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది? (హైదరాబాద్ నగరంలో సుమారు 1400 మురికివాడలు ఉండగా 1,000 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయాలన్నది సర్కారు లక్ష్యం. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో, ఇతర కార్పొరేషన్లలో కలిపి 241 బస్తీ దవాఖానాలు పనిచేస్తున్నాయి)

1) 141 2) 241 3) 341 4) 441

4. 2018-19లో అత్యధికంగా ఉపాధి హామీ పథకంలో రూ.9,216 కోట్లు ఖర్చు చేసిన ఏ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది? (2018-19లో ఈ రాష్ట్రం ఉపాధి కూలీలకు 24.64 కోట్ల పని దినాలను కల్పించింది. నిధుల వ్యయం, 'మెటీరియల్ కంపోనెంట్' నిధుల ఖర్చు, పనులతో సంపద సృష్టి, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పంటకుంటల నిర్మాణంలో ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.)

1) ఒడిశా 2) ఆంధ్రప్రదేశ్ 3) ఉత్తర్‌ప్రదేశ్ 4) పశ్చిమ్ బంగా

**జవాబులు:** 1-2; 2-4; 3-3; 4-2.

## ఇతరాలు

1. యునిసెఫ్ సహకారంతో భవన నిర్మాణ మేస్త్రీగా శిక్షణ పొంది తన రాష్ట్రంలో 475 మూత్రశాలలను నిర్మించి ఈ ఏడాది నారీశక్తి పురస్కారాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి స్వీకరించిన ఝార్ఖండ్ మహిళ ఎవరు?

1) సునీతాదేవి 2) అవంతి కోడా 3) గీతా రాయ్ 4) లక్ష్మీభగవత్

**2.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, ఎన్ఐటీ, ఇతర సాంకేతిక విద్యా సంస్థల పనితీరు ఆధారంగా రూపొందించిన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)ను 2019 ఏప్రిల్ 8న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దిల్లీలో విడుదల చేశారు.

బి) ఈ జాబితా ప్రకారం భారత్‌లోని అత్యున్నత విద్యా సంస్థల్లో ఐఐటీ-మద్రాస్ అగ్రస్థానంలో నిలిచింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), ఐఐటీ-దిల్లీ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

సి) విశ్వవిద్యాలయాల విభాగంలో ఐఐఎస్సీ-బెంగళూరు, ఇంజినీరింగ్ కళాశాలల విభాగంలో ఐఐటీ-మద్రాస్, మేనేజ్‌మెంట్ విద్యాసంస్థల విభాగంలో ఐఐఎం-బెంగళూరులు అగ్రస్థానాల్లో నిలిచాయి.

డి) ఉత్తమ కళాశాలల విభాగంలో దిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని మిరండా కాలేజీ అగ్రస్థానం దక్కించుకుంది. ఫార్మసీ కేటగిరీలో జామియా హందర్ద్, ఉత్తమ వైద్య కళాశాలల విభాగంలో ఎయిమ్స్, ఉత్తమ న్యాయ కళాశాలల విభాగంలో నేషనల్ లా స్కూల్ (బెంగళూరు) అగ్రస్థానాలను కైవసం చేసుకున్నాయి.

1) ఎ, బి మాత్రమే
2) ఎ, బి, సి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే
4) అన్నీ

**3.** ఇటీవల ముంబయిలో జరిగిన ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) వేలంలో అత్యధికంగా రూ. 1.45 కోట్ల ధర పలికిన క్రీడాకారుడెవరు? (ఇతడిని తెలుగు టైటాన్స్ జట్టు కొనుగోలు చేసింది)

1) నితిన్ తోమర్
2) సిద్ధార్థ్ దేశాయ్
3) రాహుల్ చౌదరి
4) సందీప్ నర్వాల్

**4.** విజ్డెన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2019 పురస్కారాన్ని ఎవరు గెలుచుకున్నారు? (మహిళల విభాగంలో ఈ పురస్కారాన్ని స్మృతి మంధాన గెల్చుకుంది)

1) మహేంద్ర సింగ్ ధోని
2) హర్దిక్ పాండ్యా
3) విరాట్ కోహ్లీ
4) భువనేశ్వర్ కుమార్

**జవాబులు:** 1-1; 2-4; 3-2; 4-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**